HICON SERIES

CLASS 2 TELUGU

తెలుగు వెలుగు CLASS 2

LESSON 6






CLICK HERE TO ACTIVATE

LESSON
PART 1

# 6 ఒత్తు పదాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| ట | – | ్ట | ఢ | – | ్ఢ |
| ఠ | – | ్ఠ | ణ | – | ్ణ |
| డ | – | ్డ | | | |



ఓ యమ్మ! తోట నుండి ఏమి తెస్తివి ?
తోట నుండి పచ్చగడ్డి కోసు కొస్తిని.
పచ్చగడ్డి కోసుకొచ్చి ఏమి చేస్తివి ?
పచ్చగడ్డి కోసుకొచ్చి ఆవుకేస్తిని.
పచ్చగడ్డి మేసి ఆవు ఏమిచ్చింది ?
పచ్చగడ్డి మేసి ఆవు పాలిచ్చింది.
ఆవిచ్చిన పాలన్ని ఏమి చేస్తివి ?
ఆవిచ్చిన పాలన్నీ కాగబెడితిని.
కాగబెట్టిన పాలన్ని ఏమి చేస్తివి ?
కాగబెట్టిన పాలన్నీ పేరబెడితిని.
పేరబెట్టిన పాలన్ని ఏమయ్యాయి ?
పేరబెట్టిన పాలన్నీ పెరుగైనాయి.
పాలన్నీ పెరుగైతే ఏమి చేస్తివి ?
పెరుగు ముంతను ఉట్టిపైన పెట్టి ఉంచాను.
ఉట్టిపైన పెరుగు మూత ఏమయ్యెను ?
పిల్లి చూసి మూత లాగి గోల చేసింది.
గోల చేసిన పిల్లి కూన ఏమయ్యింది ?
అవ్వ చేతికర్ర పెట్టి లాగి కొట్టెను.
కర్రపెట్టి లాగి కొడితే ఏమయ్యింది ?
పిల్లి పిల్ల తుర్రుమంది –
పెరుగు ముంత పగిలిపోయె !



H2TR

## అభ్యాసం

**1.** ఈ క్రింది బొమ్మలను గుర్తించి, ఖాళీలను ఒత్తు అక్షరాలతో నింపండి.



బు ___



పి ___



క ___ లు



చె ___



గొ ___ లి



గు ___



ల ___



గొ ___

**2.** ఈ క్రింది పదాలను చదవండి.

| | | | |
|---|---|---|---|
| ఉట్టి | నిష్ఠ | గడ్డ | కర్ణము |
| తొట్టి | దుష్టుడు | తెడ్డు | వర్ణము |
| జట్టు | షష్ఠి | జిడ్డు | కృష్ణుడు |
| బట్టలు | బలిష్ఠుడు | గడ్డి | పర్ణశాల |
| పుట్టమట్టి | అష్టకష్టములు | గొడ్డలి | విష్ణుదేవుడు |
| తేనెపట్టు | | వడ్డన | శాతకర్ణి |
| మట్టిబుట్ట | | అడ్డదిడ్డము | |
| | | గడ్డ పెరుగు | |

**3.** **పదాలను తయారుచేయండి.**

క
గ
ప
చె
మె

ట్టు

_______________
_______________
_______________
_______________
_______________

అ
తె
గు
గో
ఒ

డ్డు

_______________
_______________
_______________
_______________
_______________

**4.** **గీతగీసిన అక్షరానికి సరైన ఒత్తును చేర్చి రాయండి.**

చు టా లు _______________

గ డి మోపు _______________

ఒ డా ణం _______________

చె క్క పెటె _______________

గ డ పెరుగు _______________

పు ట మట్టి _______________

H2TR

**5.** ఈ క్రింది వాక్యాలను రాయండి.

గట్టు మీద మట్టి పుట్ట

చెట్టు పైన పిట్ట చెట్టు క్రింద పుట్ట

**6.** ఈ క్రింది పదాల ఆధారంగా వాక్యాలు రాయండి.

అ) చెట్టు - గట్టు

ఆ) గడ్డి - ఆవు

ఇ) పుట్ట - మట్టి

ఈ) ఒడ్డు - నావ

**7.** క్రింది పదాలను వేరుచేసి పట్టికలో రాయండి.

కట్టెలు, గడ్డపార, ఏటిఒడ్డు, గరిష్ఠము,
చూర్ణము, పశ్చిమం, కర్కశం, ముక్కెర,
మొగ్గలు, మార్గము, గర్జన, పూల సజ్జ

| (ద్విత్వాక్షర పదాలు) | (సంయుక్తాక్షర పదాలు) |
|---|---|
| ఉదా : కట్టెలు | ఉదా : చూర్ణము |
| ______________ | ______________ |
| ______________ | ______________ |
| ______________ | ______________ |
| ______________ | ______________ |
| ______________ | ______________ |



H2TR